



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 09 నవంబర్ 2025

## ఖమ్మంలో తొలి సమగ్ర

# క్యాన్సర్ చికిత్సా కేంద్రం ప్రారంభం

–తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4D ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్







ఖమ్మం 8th నవంబర్ 20 25 : ఖమ్మం మరియు పరిసర జిల్లాల్లో క్యాన్సర్ చికిత్స కోసం ప్రత్యేక ఆసుపత్రి లేకపోవడంతో, రోగులు ఇప్పటివరకు హైదరాబాద్ లేదా విజయవాడకు వెళ్లి చికిత్స పొందాల్సి రావడాన్ని దృష్టి లో పెట్టుకొని, జెమ్ కేర్ సంస్థ , జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను ఖమ్మంలో ప్రారంభించామని సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా 4D ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ మెషిన్ ను జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఖమ్మం లో (ఆరోగ్య హాస్పిటల్ ప్రాంగణంలో) అందుబాటులోకి తెచ్చామన్నారు . ఇది ప్రపంచ స్థాయిలో అత్యాధునిక రేడియేషన్ ట్రీట్ మెంట్ టెక్నాలజీలలో ఒకటిగా నిలుస్తుందని, అదేవిధంగా అధునాతన PET-CT స్కాన్ కూడా ఏర్పాటు చేశామని

2లో

## ఘనంగా గుండాల కృష్ణ

# జన్మదిన వేడుకలు

ఖమ్మం (సూర్య బ్యూరో): నగరంలోని ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శని వారం కళాశాలలో ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు సందర్భంగా పలువురు పుర ప్రముఖులు,అధ్యాపకులు,రాజకీయ నాయకులు కృష్ణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి పుట్టిన రోజు





2లో

## ఘనంగా విద్యాప్రధాత

# గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

– విద్యార్థుల సమక్షంలో యస్.బి.ఐ.టి, ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం యస్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఒక సాధారణ అధ్యాపకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి ఎన్నో అవరోధాలను, ఇబ్బందులను అధిగమించి జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థాపించడం జరిగిందని కృష్ణ తెలిపారు. వ్యవస్థాపక భాగస్వామిగా స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలను 2003 సంవత్సరంలో ఆరంభించినపుడు భారత స్వర్ణో త్సవాల సందర్భంగా కళాశాల





2లో

# ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ



7లో

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



3లో

# ఖమ్మంలో తొలి సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ప్రారంభం






మొదటిపేజీ తరువాయి

దీని ద్వారా ఖచ్చితమైన నిర్ధారణ తో , వైద్యులు ఖచ్చితత్వం తో చికిత్సను అందించగలుగుతారని డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి వివరించారు. ఆరోగ్య హాస్పిటల్స్ , చైర్మన్ డాక్టర్ సుమంత్ బాబు.ఎం , , మాట్లాడుతూ ఖమ్మం లో క్యాన్సర్ సేవలు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ధనార్జనే లక్ష్యంగా కాకుండా, సేవ భావంతోనే వైద్యం అందిస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలకు 90 శాతం ప్రాముఖ్యత ఇస్తామని అన్నారు. ప్రపంచ స్థాయి వైద్యానికి ఏ మాత్రం తీసిపోకుండా పేద, ధనిక తావులేకుండా చికిత్సలు అందించడమే మా లక్ష్యం అన్నారు.అనంతరం జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ అండ్ హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ రేడియేషన్ ఆంకాలజి డాక్టర్ సుధాకర్ కె మాట్లాడుతూ ... క్యాన్సర్ కు అవహగానే ప్రథమ ఆయుధం అని ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చని ఆయన అన్నారు. అవగాహన లేమి వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వలన చాలామంది రోగులు మూడో లేదా నాలుగో దశలో మాత్రమే ఆసుపత్రులకు వస్తున్నారు , దీనితో వారికి చికిత్స కష్టతరమవుతుందని , ఇకపై ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందన్నారు .ప్రతి జిల్లాలో తరచూ స్క్రీనింగ్ క్యాంపు లు ఏర్పాటుచేసి ప్రజల్లో మరింత అవగాహనా పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు .అనంతరం జెమ్ కేర్ సంస్థ కర్నూల్ సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫీజిషన్ అండ్ డాక్టర్ ఎస్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ ..ఇది ఖమ్మం లో తొలి సమగ్ర క్యాన్సర్ కేంద్రంగా నిలుస్తుందన్నారు. స్టేట్ -అఫ్ -ది -ఆర్ట్ ఫెసిలిటీస్ , కటింగ్ -ఎడ్జి-టెక్నాలజీ , అనుభవజ్ఞులైన వైద్య బృందం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల కు ఏమాత్రం తీసిపోకుండా క్యాన్సర్ సేవలను అందిస్తామని తెలిపారు . అతి త్వరలో కర్నూల్ లో సైతం ప్రారంభిచనున్నట్లు తెలిపారు .అనంతరం సంస్థ సి ఓ ఓ శ్రీకాంత్ నంబూరి, సి యం ఓ దినేష్ డి లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ రోగి-కేంద్రిత దృక్పథంతో పనిచేస్తుందని, ఆధునిక సాంకేతికతను ప్రతి ప్రాంతానికి చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నగరాల్లో ఇలాంటి సమగ్ర క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

మరిన్ని వివరాలకు : సాయి - 96765 87770

# ఘనంగా నారాయణా ప్రీమియర్ లీగ్- జోనల్ స్పోర్ట్స్ మీట్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం : నారాయణా విద్యాసంస్థల ఆధ్వర్యంలో “నారాయణా ప్రీమియర్ లీగ్ - జోనల్ స్పోర్ట్స్ మీట్” ఎంతో ఉత్సాహభరితంగా మరియు క్రీడాస్ఫూర్తితో నిర్వహించబడింది . ఈ క్రీడా వేడుకకు వేదికగా ఎస్ఆర్ అండ్ బిజీ ఎన్ఆర్ (SR&BGNR) గ్రౌండ్స్ లో జరిగాయి . ఈ క్రీడా పోటీలలో పాల్వంచ, సత్తుపల్లి , ఖమ్మం ఓఎన్ సి ఎస్ మరియు ఖమ్మం ఇఎన్ సిఎస్ బ్రాంచుల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు .

ఈ కార్యక్రమానికి ఏజీఎం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు . ఆయన మాట్లాడుతూ %-% “నారాయణ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ముందుండాలి . క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసం , జట్టు భావన , నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి” అని అన్నారు . అలాగే హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు ప్రిన్సిపాళ్లు రేఖ , రామమూర్తి , నరసింహరావు , అమల విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాముఖ్యతను వివరించారు . వారు ప్రతి పాల్గొనే విద్యార్థిని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపారు . ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో పిఇటి లు చందు , వీరు , గోపి , రాజు , వినయ్ కీలకపాత్ర పోషించారు . జోన్ల మధ్య ఉత్సాహపూర్వక పోటీలు జరిగి , విద్యార్థుల క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది . విజేతలకు పతకాలు , ప్రశంసాపత్రాలు , ప్రత్యేక బహుమతులు అందజేయబడ్డాయి . ఈ క్రీడా వేడుక విద్యార్థుల్లో క్రీడాప్రేమను పెంపొందించి, “ఆరోగ్యమే మహాభాగ్యం - క్రీడలే జీవితానికి శక్తి” అనే సందేశాన్ని అందించింది .

# ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు



మొదటిపేజీ తరువాయి

పేరు స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలగా నామకరణం చేయడం జరిగిందని, 2019లో యస్.బి.ఐ.టి, చైర్మన్ గా పూర్తి భాద్యతలు చేపట్టిన తరువాత, ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో 100 శాతం అడ్మిషన్స్ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక యు.జి.సి. అటానమస్ తో పాటు న్యాక్ ఏం గ్రేడ్ సాధించి ఖమ్మం జిల్లాకే తలమానికంగా చేసారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హెూదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తనకొక వేడుకేనని కృష్ణ అభిప్రాయపడ్డారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా?.జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడ్డ వారికి విజయం చేరువవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# ఘనంగా గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు





మొదటిపేజీ తరువాయి

శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్ళు ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాల సెమినార్ హాల్లో అధ్యాపకులు, విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు.తొలుత పుట్టిన రోజు సందర్భంగా స్థానిక గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం లో భార్య కవిత తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్స్ ఎ.లింగయ్య,ఎస్.లక్ష్మీపతి,అధ్యాపకులు ఉపేందర్ పాల్గొన్నారు.

# రెండు వారాలుగా.. నిరంతర శ్రమదానం

## -జోరుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
## -42వ డివిజన్లో పాకాలపాటి పర్యవేక్షణలో

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

ఖమ్మం ఖిల్లా ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో ఖమ్మం ఖిల్లా పై పారిశుధ్య కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. క్లీన్ ఖమ్మం- క్లీన్ ఖిల్లా నినాదాన్ని నిజం చేస్తూ, తుమ్మల యుగంధర్ పిలుపుమేరకు 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, డిఆర్ఎఫ్ సిబ్బంది వీటిలో చురుకుగా పాల్గొంటున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి తనతోపాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు, షాదిఖానా చైర్మన్ ఖదీర్, డైరెక్టర్ సమద్, కాంగ్రెస్ పార్టీ వన్ టౌన్ ఇన్చార్జి ఖాదర్ బాబా, అప్సర్, సలీం తదితరులు స్వయంగా



పాల్గొని శ్రమదానం చేస్తున్నారు. ఖిల్లా పై ఉన్న చెత్తాచెదారం, ముళ్ళపొదలు, పిచ్చి మొక్కలు, ప్రహరీ చుట్టూ ఉన్న జనావాసాలపై వేలాడుతున్న చెట్లు, వాటి కొమ్మలను తొలగిస్తున్నారు. మరో వారం రోజుల్లో పారిశుద్ధ్య డ్రైవ్ పూర్తయ్యే అవకాశం ఉంది.

# భర్త హత్యకు భార్య బిగ్ ప్లాన్

## -.ముగ్గురితో కలిసి మర్డర్
## -మృతదేహాన్ని కాలువలో వేసిన దుండగులు
## - నిందితులను పట్టించిన చెప్పులు
## - పోలీసుల అదుపులో నిందితులు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ఇల్లీగల్ కాంటాక్ట్తో ఓ వ్యక్తిని అతికిరాతికంగా చంపి ఎన్ఎస్పీ కాలువలో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏదులాపురం మున్సిపాలిటీ ముత్తగూడెం గ్రామంలో బూర శ్రీనివాసరావు ఖమ్మం నగరంలో ఓ స్వీట్ షాపులో గుమాస్తాగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శ్రీనివాస్ రావు భార్యతో ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తో అక్రమ సంబంధం పెట్టుకొని తన అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడనే నేపథ్యంలోనే శ్రీనివాసరావును హత్య చేసినట్లు తెలుస్తుంది. ఈ నెల 6న సాయంత్రం డ్యూటీ నుంచి ఇంటికి వచ్చే క్రమంలో ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బోరా శ్రీనివాసరావును చంపి కాలువలో వేసినట్లు తెలిసింది. చెప్పులు, బట్టలు కాలువ వద్ద ఉండడంతో పోలీసులు, స్థానికులు



గాలింపు చర్యలు చేపట్టారు. ఈరోజు శ్రీనివాస్ రావు బాడీ ఎన్ఎస్పీ కాలవలో తేలింది. ఇప్పటికే అనుమానాస్పదంగా ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది.

శ్రీనివాసరావును చంపేందుకు లక్ష రూపాయలు ఒప్పందంతో హత్య చేసినట్లు తెలుస్తుంది. మరిన్ని వివరాలు తెలియాల్సింది. సీఐ ఎం రాజు ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది.

## సింగరేణి గ్రామంలో ఏ పేద కుటుంబంలో

# ఆపద ఉంటే అక్కడ గౌసిద్దీన్ సహాయం ఉంటుంది..

## -ముస్లిం పేద కుటుంబానికి ఆర్థిక సహాయం..ఎస్కే గౌసుద్దీన్
## -సింగరేణి గ్రామానికి చెందిన షేక్ గౌస్ ద్దీన్ బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 8) సింగరేణి గ్రామంలో ప్రజా సేవకుడు నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆపద బంధువుడు బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సింగరేణి గ్రామంలో మజీద్ బజార్కి చెందిన షేక్ జమీల్ కుమార్తె వివాహం,జరుగుతున్న సమయంలో ఈ పేద కుటుంబానికి చెందిన షేక్ జమీల్ షేక్ పర్వీన్ కూతురుకి వివాహం జరిగింది.బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌస్ ద్దీన్ వారి పెళ్లి కావలసిన వస్తువులు,ఆర్థిక సాయం అందచేశారు.డబల్ కాట్ మంచం డ్రెస్సింగ్ టేబుల్ దివాన్ కాట్ కుర్చీలు సీలింగ్ ఫ్యాన్ కుకర్ సుమారు 23000 రూపాయలు వరకు ఉన్న నగదు సామాను అందజేశారు.ఈ సందర్భంగా వారు జమిలే కుటుంబీకులు గౌసుద్దీన్ లాంటి వ్యక్తి ఊరికి ఒక్కరుంటే చాలు అని ఆనందం వ్యక్తం చేస్తూనారు.వారికి దేవుడు ఆశీస్సులు ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో దొంకేన రవీందర్,ఎండి కలియుల్లా ఖాన్,రామారావు జడల కళ్యాణ్ షేక్



యాసిన్ షేక్ మోసిన్ షేక్ అబ్దుల్ వాహె తెలంగాణ సోమందల నాగరాజు ముస్లిమ్స్ మహిళలు షేక్ హత్ షేక్ జైన్ బి.షేక్ సోను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి. తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి)

### -చెక్కులను ఈ రోజు ఖమ్మం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేయడం జరిగింది

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ఈ కార్యక్రమంలో చెక్కులను డాక్టర్ తుమ్మల యుగంధర చేతుల మీదుగా ఖమ్మం నియోజకవర్గంలోని డివిజన్ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, మండల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి చెక్కులను స్వయంగా అందజేయమని కార్పొరేటర్లు, నాయకులను కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ ప్రజలకు మరింత చేరువ అవుతుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి శరత్ పల్లెబోయిన చంద్రం ఖమ్మం మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు నాగండ్ల దీపక్ చౌదరి,మండల ఇంచార్జి వాంకుడోత్ దీప్ల నాయక్ , నగర నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్ ఖాదర్ బాబా మొదలగు నాయకులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భూకే సురేష్ నాయక్, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారస్తులకు నోటీసులు..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్) సింగరేణి గ్రామంలో లైసెన్స్ లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న వ్యారస్తులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఇల్లందు మార్కెట్ పరిధిలోని వ్యాపారస్తులు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోని పత్తి, ఇతర పంటలను కొనుగోలు చేయాలని అవగాహన కల్పించినా వ్యాపారస్తులు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పత్తి కొంటర్ల పై దాడి చేసి వారికి నోటీసులు ఇవ్వటంతోపాటు నిల్వఉన్న పత్తికి మార్కెట్ ఫీజు వసూలు చేశారు. కాంటాలను స్వాధీనం చేసుకొని ఇల్లందు మార్కెట్కు తరలించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది రంజిత్, మధు, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 09 నవంబర్ 2025

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలల బదులు జిల్లా పరిషత్ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్స్‌గా మార్చాలి

-ఉద్యోగుల పాలిటి భారంగా మారిన ఐటీ స్లాబులు సవరించాలి
-టెట్ మినహాయింపుకై విద్య హక్కు చట్టం నిబంధన 23ని సవరించాలి.
-కేంద్రం ఏర్పాటు చేసిన ఎనిమిదవ వేతన సంఘం నియమ నిబంధనలు మార్చాలి
- కేంద్ర ఆర్థిక సంఘం ఉద్యోగ వ్యతిరేక సిఫార్సులు విడనాడాలి.
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఎంతో ఒత్తిడిని జయించి ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్దాల కాలం పాటు సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అలసత్యం వహిస్తున్నదని ఇది సరికాదని తక్షణమే అప్పు చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీవీఎం జిహెచ్ఎస్ నందు సంఘ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మరియు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ లు మాట్లాడుతూ కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పాలిట శాపంగా మారాయి అన్నారు. ఐటీ స్లాబులు సవరించి టెట్ సమస్య పరిష్కారానికి విద్య చట్టంలోని సెక్షన్ 23 సవరణపై కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతున్నదని అన్నారు. విద్యారంగా అభివృద్ధి పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ రకమైన వైఖరి సరికాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, గూగులోత్ రామకృష్ణ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మీరా ఖాన్ మండల కమిటీ సభ్యులు మరియు మధిర మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తూ అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ ది ఆ పార్టీకి బుద్ధి చెప్పండి

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో గతంలో ప్రజలను మోసం చేసి అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని మళ్లీ మాయమాటలు చెప్పి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు బోరబండ, కార్మిక నగర్, రహమత్ నగర్, యూసుఫ్ గూడా తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల సభలలో వారు మాట్లాడుతూ మతం పేరుతో బిజెపి ప్రజల ముందుకు వస్తుందని వారిని గెలిపించిన ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అన్ని పార్టీలకు బుద్ధి చెప్పి చెప్పాలని నిరంతరం అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మూల మధుకర్ రెడ్డి, భాదావత్ నాగరాజు, భూక్యా నాగేంద్రబాబు, గుగు లోత్ రవి, పుల్లయ్య, మేకపోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి క్యాంపు కార్యాలయంలో

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57 పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... ఇళు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కొండ మైపాల్, గుండా దామోదర్ రెడ్డి గుండా దామోదర్ రెడ్డి,భారీ వీరభద్ర%శీ%, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ శరత్ కుమార్, గుండా లింగారెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, గుండ గుండా బుచ్చిరెడ్డి, విజయ పాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, కణతాల నాగయ్య, కందుల ఎంకన్న, పనింద్ర రెడ్డి, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలకు సింగరేణి సంస్థ వితరణ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి సత్తుపల్లి ఏరియాకి ప్రప్రదంగా ఎం పికైన జనరల్ మేనేజర్ చింతా.శ్రీనివాస్, ఏ.జి.ఎం నరసింహారావు ఆధ్వర్యంలో కిష్టారం ప్రాథమిక పాఠశాల,కిష్టారం ఎస్ సి కాలనీ పాఠశాల, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 135 విద్యార్థులకు సుమారు 186000 రూపాయలు విలువగల వ్రాత పుస్తకాలు,స్కూల్ బ్యాగులు, షూ,బెల్ట్, టై, సాక్సులు మొదలైనవి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా జి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు ద్రోహదపడే కార్యక్రమాలు నిర్వహించడంలో తన వంతు సహాయం అందజేస్తానని ప్రభావిత ప్రాంతం విద్యార్థిని విద్యార్థులు సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు వినియోగించుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాస్,మాధవి, భాస్కరరావు గ్రామ పెద్దలు నరుకుల్ల రవి, గుడ్లూరి జనార్ధన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ పై పీడీ యాక్ట్

## : సత్తుపల్లి రూరల్ సిఐ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతున్న మూడు గణేష్ (29)పై పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నామవరం గ్రామం, చింతలపూడి మండలం ఏలూరు చెందిన మూడు గణేష్ పై ఆంధ్రప్రదేశ్ లో 13 కేసులు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి, కల్లూరు పోలీస్ స్టేషన్లలో 5 చైన్ స్నాచింగ్ చోరీలకు కేసులో నిందతుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. కరడు గట్టిన ఈ నిందుతుడు ఖమ్మం కు వచ్చి తమకు అనుకూలమైన ప్రాంతంలో రెక్కీ చేస్తారని, చోరీలు చేసిన తర్వాత ఈజీగా పారిపోయే రూట్లను వీళ్లు ఎంచుకుంటారని అన్నారు. ముఖ్యంగా ఇళ్లలో లేదా రోడ్లపై ఒంటరి మహిళలు మరియు వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మంగళసూత్రాన్ని తెంపుకొని పారిపోతుంటారని వివరించారు. తద్వారా, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఏసీపీ రఘు పర్యవేక్షణ లో పీడీ యాక్ట్ అమలు చేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించినట్లు తెలిపారు.

# దస్మా కుటుంబానికి అండగా టిఆర్ఎస్!



**కామేపల్లి - మేజర్ సూర్య న్యూస్:**
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో కీర్తిశేషులు జర్పుల దస్మా దశదిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు వారి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ గారు. కామేపల్లి మండల మాజీ అధ్యక్షులు అంతటి అచ్చయ్య మండల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి మల్లెపాటి శ్రీనివాసరావు గాఆదూరి ప్రసాద్ అజ్మీర కుమార్ బన్సీలాల్ గడ్డం వెంకన్న భుఖ్య హేమ్ల ధరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జి. వెంకటరమణ ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని గురవాయిగూడెం తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు గిలకత్తుల వెంకట రమణను పీఆర్టీయూ పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక చేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి భిక్షం గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జీవీ రమణ మాట్లాడుతూ... తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి మధు , పి ఆర్ పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట్ నర్సయ్య , మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పిఆర్టియు అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , ప్రధాన కార్యదర్శి రంగారావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## భయం వీడి బాషలో పట్టు సాధించాలి

### -క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తక పరిచయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భయాన్ని వీడి భాషలో పట్టు సాధిం చాలని భయపడితే ఏ భాషా నేర్చుకోలేమని, ఇందుకు ఇంగ్లీష్ భాష కూడా మినహాయింపు కాదని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి, రచయిత యం. రాం ప్రదీప్ తెలిపారు. ఇంగ్లీష్ నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని సూచించారు. అదే సమయంలో మాతృ భాషను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. శనివారం పెనుబల్లిలో రమేష్ స్కై స్కూల్ లో ఎల్టా ఆధ్వర్యంలో జరిగిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తక పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు, ఎల్టా ప్రతినిధులు వి.రామ కృష్ణ, ఎం. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ వెన్నబోయిన జనార్ధన్ (50) శనివారం మృతి చెందారు .రాయగూడెం గ్రామానికి చెందిన జనార్ధన్ మత్స్యకారుల హక్కుల కోసం నిరంతరం పని చేశారు.ఇటీవల అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మృతదేహం ను చెరువుమాధారం మత్స్య సొసైటీ అధ్యక్షుడు ఖాసిం, ఉపాధ్యాక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి ,డైరెక్టర్లు బలరాం,వెంకటేశ్వర్లు, శేషయ్య,గ్రామ పెద్దలు వి.శ్రీను, రోశయ్య,మస్తాన్ తదితరులు సందర్శించిన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సొసైటీ నుంచి మృతుడు కుటుంబం కు రూ.30 వేల ఆర్థిక సహాయం ను అందించారు.

## కామేపల్లి మండలంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు!

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



సాతానిగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలోప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా వారు గ్రామ కూడలిలో ఏర్పాటుచేసినకాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి గారి జన్మదిన కేకును కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆనాడు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువస్తే, ఈరోజు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పిసిసి ప్రెసిడెంట్ గా పగ్గాలు చేపట్టి అనతి కాలంలోనే ,టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అధికారంలోకి తీసుకువచ్చి ప్రజాపాలన చేపట్టి ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తూ పరిపాలిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ జన్మదినం సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి మరెన్నో జన్మదిన కార్యక్రమాలు జరుపుకోవాలని వచ్చే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారే ఉంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కీసర నరసింహారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్, మండల మహిళా అధ్యక్షురాలు, అనురాధ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, వరి కోళ్ల సైదులు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కోడం సులోచన, నాయకులు సత్తి వీరబాబు స్వామి, బాబు నాయక్, సంద్ర వెంకటయ్య, సుర నాగేశ్వరావు, శ్రీనివాస్, ప్రభుదాసు, దిండిగాల శబరినాథ్, ఎరుకల రమేష్, రెడ్యా, యా లమద్ది నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**-కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడలను రద్దు చేయాలి.**

**-కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సిఐటియు సత్తుపల్లి పట్టణ 8వ మహాసభ సత్తుపల్లి పట్టణంలో కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది మహాసభ ప్రారంభ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు బడే మియా జండా ఆవిష్కరణ చేశారు .అనంతరం మహాసభ చెరుకూరి శ్రీనివాసరావు, రామేశ్వరి అధ్యక్షతన మహాసభ జరిగినది,అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల రాసిందని సిఐటియు రాష్ట్ర నాయకులు చలమాల విఠల్రావు మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలంగా కార్మికుల బతుకులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని స్థానంలో 12 నుండి 14 గంటల వరకు పెంచడంతో కార్మికు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నరేంద్ర మోడీ అది కారం చేపట్టిన తర్వాత 44కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికుల జీవి తాలను చిన్నాభిన్నం చేశారన్నారు. లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు పని భద్రత లేకపోవడంతో పాటు నిత్యం వారి సమస్యల మీద పోరాడే కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ కూడా లేకుండా చేశారన్నారు. కార్మికుల హక్కులు కాపాడా లంటే కార్మికులంతా ఐక్యం కావాలని కేంద్ర



ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ అవకాశాలు కల్పిం చాలని, పెరుగుతున్న ధరలకు అను గుణంగా కార్మికుల వేతనాలు వెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు, సిఐటియు సత్తుపల్లి పట్టణ కన్వీనర్, కొలిక పోగు సర్వేశ్వరరావు, కో కన్వీనర్ చెరుకూరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దాస్ ఎస్కే హుస్సేన్ శ్రీనివాసరావు రామేశ్వరి, సైదా ,జమాల్ జగన్నాథం, సుశీల అప్పారావు, రంగయ్య, రాము, సువర్ణ, రమాదేవి, వెంకట్ ,మహేష్, రాంబాబు, భాష, అర్జున్, సర్దార్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, భాస్కర్, సనందన్ రావు, సండే సత్యం, మోహన్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పై క్షేత్ర స్థాయిలో పర్యటించాలి

### -మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యల పై క్షేత్ర స్థాయిలో పర్యటించాలని నేలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండల కేంద్రంలో భారత మాజీ ఉపప్రధాని ఎల్.కె.అద్వానీ జయంతి ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సమయం కేటాయించాలని సూచించారు.పంట నష్టం పరిహారం.కోసం అధికారులను కలిసి పరిస్థితులను వివరించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాల ను సడలించాలని కోరారు. ప్రతీ గింజ ను కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు.బీజేపీ పార్టీ అభ్యున్నతి కోసం అద్వానీ చేసిన కృషిని ప్రశంసించారు. ఆయన స్పూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శు లు మల్లేబోయిన గోవింద రావు, బాజా రామకృష్ణ,సయ్యద్ మోహినిద్దీన్,పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి,దేశబోయిన వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



# మెగా కంటి వైద్య శిబిరం

## -వైరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో






**వైరా సూర్య ఆర్ సి:-**
గ్లోబల్ కాజ్ విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ధ్వర్యంలో అశ్వాపురం మండల స్థాయి కంటి వైద్య శిబిరం వైరా లయన్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ బి సురేష్ లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురంగ్రేటర్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్ మణుగూరు లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరావుహాజరయ్యారు క్యాంపును డాక్టర్ రవి చంద్ర ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించగా 50 మందికి కళ్ళద్దాలు 36 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడానికి అర్హత సాధించారు వీరికి వచ్చే శనివారం వైరా లయన్ కంటి ఆసుపత్రి నందు సర్జరీ నిర్వహిస్తామని డాక్టర్ తెలిపారు ఈ కార్యక్రమం ఈరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమై నాలుగు గంటలకు ముగిసింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉంది అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ నంబూరు వెంకటేశ్వరరావు డాక్టర్ బి వి సత్యనారాయణ ప్రోగ్రాం కోచైర్మన్ గుర్రం నాగేశ్వరరావు చిరునాగులు ఉపేందర్ సజ్జ శ్రీనివాసరావు డాక్టర్ సమ్మయ్య బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన గనంగా వేడుక..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 8)తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సినిమా హాల్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ను కేసీఆర్ నిరంకుశ పాలన నుండి ప్రజాపాలన తీసుకవచ్చిన రేవంత్‌రెడ్డి ప్రజారంజక పాలనతో దూసుకవెళ్తున్నాడన్నారు. మహిళలకు ఉచిత బస్, పేదలకు తెల్లరేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు భరోసా పెంపు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగాలు కల్పించారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాముఖ్యత ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని శ్రీనివాస్, సురేందర్‌మనియార్, ఎండీ.యాకూబ్ అలీ, మజీద్‌పాషా, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ పద్మామంగ్యా, కుర్సం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హర్షనాయక్, గుగులోత్ రాజేష్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడ్యా రాజ్ కుమార్, మండల నాయకులు షఫీ, తాజుద్దీన్, తొగరు శ్రీను, వీరన్న, సక్రు, ధోని, కళ్యాణ్, మహేష్, ప్రసాద్, బాలు, రాంబాబు, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ ల్కెన్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్8) సీపీఐ(ఎంఎల్)మాస్ ల్కెన్ ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి, చిన్నమడెంపల్లి గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సభలలో మాస్ ల్కెన్ ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోత్ తేజానాయక్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి పోరాటంలో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని, విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారన్నారు. అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారన్నారు. పాలక ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయని విమర్శించారు. మూల సమస్యకు పరిష్కారం చూపకుండా ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు రావుల నాగేశ్వరావు, తాటి పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి. టీయుసీఐ కారేపల్లి. కామేపల్లి మండల కార్యదర్శి ధరావత్ సక్రు నాయక్, నాయకులు ఈసం ఎర్రయ్య, చీమల కఅష్ణ, ఎట్టి భద్రమ్మ, కొర్స అనంత రాములు, నాగమణి పద్మ, ఈసాల జంపన్న, ఈసాల బక్కయ్య, మోకాళ్ళ రాంబాబు, జిగట బాలకఅష్ణ, ఈసాల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వస్రాంకు కుటుంబానికి బెల్ మేనేజర్ పరామర్శ..

### -కుటుంబానికి అండగా ఉంటామని భరోసా..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్8)మండలం భల్లునగర్‌తండా గ్రామంలో రైతు బానోత్ వస్రాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బెల్ కంపెనీ మేనేజర్ గుగులోత్ రవి, అసిస్టెంట్ ఇంజనీర్ రాధ లు శనివారం రైతు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ పెద్ద



దూరం అవ్వటం విచారకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వస్రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## విజయవంతంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు







**వైరా సూర్య ఆర్సి:-**
11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైరా స్థానిక టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఎస్. జూనియర్ కళాశాల (బాలిక లు)లో ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతను వివరించారు. విజయం సాధించాలనే ప్రయత్నం చేయాలని, అపజయంలోనూ ధైర్యంగా ఉండాలని, జీవితంలో ధైర్యం ఎప్పుడూ వదిలి పెట్టకూడదని విద్యార్థులకు సూచించారు. లక్ష్య సాధనలో కృషి, నిబద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ సందర్భంగా అండర్-14, 17, 19 విభాగాల్లో గెలిచిన విజేతలకు, రన్నర్ అప్స్‌కు బహుమతుల ప్రదానం చేశారు. ప్రతి విద్యార్థి భాగస్వామ్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్, పి.ఈ.టి. లను, స్కూల్ టీమ్ కృషిని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు, డిసిఓ ఎం. రాజ్యలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సమత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
వేంసూరు మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మర్లపాడు లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధి కి పాటుపడటం లో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో కాసర చంద్రశేఖర్ రెడ్డి వెల్ది జగన్ మోహన్ రావు మహమ్మద్ ఫైజుద్దీన్ పుచ్చకాయల స్వామిరెడ్డి అటులూరి సత్యనారాయణ రెడ్డి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు మేడ వెంకటేశ్వరరావు గరికపాటి శ్రీనివాసరావు రేగళ్ల శ్రీనివాస్ రెడ్డి నాయుడు బాబుజి ఒగ్గు కరుణాకర్ రెడ్డి రంగారెడ్డి నాగులు మల్లెల్లి నరసింహారావు కిన్నెర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# 16వ డివిజన్లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన కార్యకర్తలు





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక 16వ డివిజన్లో కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేడారపూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచి తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే పని చేశారన్నారు. టిఆర్ఎస్ చేసిన అనేక తప్పులను సరిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి అభినందనీయులు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని కొంతమంది ప్రతిపక్ష నేతలు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని వాస్తవాలు ప్రజలుకి తెలుసన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చివేసి తమ ఆస్తులను పెంచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం అప్పులతో కూడి ఉన్నప్పటికీ ఏమాత్రం వెరవకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ తెలంగాణ ప్రజల మన్నలను పొందుతున్నారని గుర్తు చేశారు. ఎన్నికలు ఏమైనాప్పటికీ కాంగ్రెస్ గెలవడం ఖాయం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులతో పాటు దేవుని ఆశీస్సులు కూడా ఉంటాయని ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే సత్తా ఆయనలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యాల వెంకటేశ్వర్లు, అమరపుడి ప్రకాష్, మహేష్, శక్తి, సుందరయ్య, కొండ ఉపేందర్, వాసం మల్లేష్ వీరభద్రా చారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వర మధురిమ మెగా ఈవెంట్ మరియు సంగీత లహరి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



స్వర మాలిక కల్చరల్ అసోసియేషన్ మరియు వి వి రెడ్డి రియల్ ఎస్టేట్ వారి సౌజన్యంతో మధురిమ కల్చరల్స్ – ఖమ్మం ఆధ్వర్యంలో గాన గంధర్వుడు దివంగత నేపద్య గాయకులు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నవంబర్ 9 ఆదివారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పాడుతా తీయగా గాయకులు మరియు స్థానిక సీనియర్ గాయకులచే సుదీర్ఘ మెగా ఈవెంట్ "సంగీత లహరి" కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఇసనపల్లి నగేష్ మరియు శ్రీమతి వీ.లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు మరియు పోస్టర్లను ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో స్వర మాలిక అధ్యక్షులు మన్నేపల్లి మల్లిఖార్జున్ మరియు వీ వీ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు .

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ మాట్లాడుతూ ఈ మెగా ఈవెంట్ సంగీతలహరి ద్వారా గాన గంధర్వుడు శ్రీ ఎస్ పి బాలసుబ్రమణ్యంను స్మరించుకోవడం పూర్వ జన్మ సుకృతమని దీని కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సర్వ శక్తులు వడ్డి మా స్థాయికి మించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో కవులు , గాయకులు , కళాకారులు , కళాభిమానులు , కళాపోషకులు మరియు వివిధ కళా సంస్థల బాధ్యులు భాగస్వామ్యులవ్వని అధిక సంఖ్యలో ప్రేక్షక దేవుళ్ళు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ పాడుతా తీయగా ప్రోగ్రాంలో పాటలు పాడిన గాయకులతో ఈ కార్యక్రమంలో పాటలు పాడడం ఆనందదాయకమని ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . స్వరమాలిక అధ్యక్షులు మన్నేపల్లి మల్లికార్జున్ మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కళాకారుల గుమ్మం అని ఎందరో కళాకారులు ఖమ్మం కళామతల్లి ముద్దుబిడ్డలు ఈ సాహితీ సాంస్కృతిక రంగంలో అత్యున్నత స్థాయిలో ఉన్నారని నగేష్ లాంటి పేద కళాకారులు ఇంత భారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో గాయకులు వి వి రెడ్డి , నాగభూషణం , ఎస్ వీ రమణ , నాగ స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా ....

**– అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**

**–జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు**

**–ధాన్యం కొనుగోలు కోసం గన్ని సంచుల సరఫరాపై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ –2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో

# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర రథసారథి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆరాధ్య దైవం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు క్యాంపు కార్యాలయంలో యువనాయకులు తుమ్మల యుగంధర్‌లిఅన్న ముఖ్యాతిధిగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు intuc నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తదనంతరం సత్యసాయి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు , బ్రేడ్ ,కూరగాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ తో పాటు intucఛైర్మెన్ హనుమంతరావు , intuc జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ,నాగండ్ల దీపక్ చౌదరి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి , నారాల నరేష్ మోహన్ నాయుడు , దీప్ల నాయక్ , దేవ్ సింగ్ , బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్లు రాపర్థి శరత్ , మందడపు మనోహర్ , అష్రీఫ్ మహమ్మద్ ,కోటి ,బోజెడ్ల సత్యనారాయణ , పుల్లారావు నాళం సతీష్ , ధనాల రమణ ,బొమ్మ ఉదయ్ , కుక్కల మహేష్ , rk నాయుడు ,intuc నగర ఉపాధ్యక్షులు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఫజల్ , కేంబసార్థి నాగేశ్వరరావు, intuc జిల్లా కార్యదర్శి రమణ పోతగాని మహిళా కాంగ్రెస్ నాయకులు ఊరుకొండ చంద్రిక. మంగ గారు పాల్గొన్నారు.